Telugu Bhakti Pages
www.telugubhakti.com

# శ్రీ భద్రాచల రామదాసు కీర్తనలు

## రాగము - ఆసావేరి - చాపుతాళము

రామచంద్రులు నాపై - చలముచేసినారు
సీతమ్మ చెప్పవమ్మా!

కటకటా! విన డేమి సేయుదు
కఠినచిత్తునిమనసు కరఁగదు
కర్మములు నెటులుండునోకద!
ధర్మమే నీకుండు నమ్మా॥ ॥రా॥

దినదినము మీ చుట్టు దీనతతో దిరుగ
దిక్కెవ్వరింక మాకోయమ్మా
దీనపోషకు డనుచు వేఁడితి
దిక్కులన్నియుఁ బ్రకట మాయెను
ఒక్క మాటైనను వినఁడు
ఎక్కు వేమని తలతునమ్మ॥ ॥రా॥

దశరాథాత్మజుఁ డెంతో - దయశాలి యనుకొంటి
ధర్మహీనుడటే యమ్మా -
దాసజనులకు దాత యితడంట - వాసిగ భద్రగిరీశు
రామదాసుని నేలినాఁడట - రవికులాంబుధి సోమిడితడట॥ ॥రా॥

Printer friendly pages from Telugu Bhakti Pages http://www.telugubhakti.com
For free downloads join http://groups.yahoo.com/group/TeluguBhaktiPages/